# కెరీర్ విత్ హెచ్ఈసీ..!!

**ఇంటర్మీడియెట్‌లో హెచ్ఈసీ పూర్తి చేసిన అభ్యర్థులు డిగ్రీలో బీఏలో చేరొచ్చు. హెచ్ఈసీ విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ కోర్సులు మినహాయించి... యానిమేషన్, ట్రావెల్ అండ్ టూరిజం, అడ్వర్‌టైజింగ్, జర్నలిజం, బిజినెస్ మేనేజ్‌మెంట్ వంటి అన్నిరకాల క్రేజీ కోర్సుల్లో చేరిపోవచ్చు. వీటితోపాటు జాబ్ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆధునిక కోర్సులూ తెరపైకి వస్తున్నాయి. గ్రూప్స్, సివిల్ సర్వీస్‌ను లక్ష్యంగా నిర్ణయించుకున్నవాళ్లకు హెచ్ఈసీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.**

## హెచ్ఈసీతో డైట్ సెట్

ఇంటర్ అర్హతగా రాష్ట్ర ప్రభుత్వం ఏటా డైట్‌సెట్‌ను నిర్వహించి... టీచర్ ట్రైనింగ్‌ను అందిస్తుంది. డైట్ సెట్ ద్వారా డీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు... డీఎస్సీకి హాజరై గవర్నమెంట్ టీచర్ పోస్టు సొంతం చేసుకోవచ్చు.

## నేషనల్ డిఫెన్స్ అకాడెమీ

ఇంటర్ హెచ్ఈసీ అర్హతతో నేషనల్ డిఫెన్స్ అకాడెమీ పరీక్షకు హాజరవడం ద్వారా ఆర్మీ విభాగంలో మంచి ఉద్యోగం సొంతం చేసుకోవచ్చు. దాంతోపాటే బీఏ డిగ్రీ సంపాదించుకోవచ్చు.

## బీఏ-ఎంఏ

ఇంటర్‌లో హెచ్ఈసీ పాసయ్యాక సంప్రదాయ కోర్సులవైపు మళ్లాలనుకుంటే... డిగ్రీలో బీఏలో చేరొచ్చు. బీఏ పూర్తి చేసిన తర్వాత ఎకనామిక్స్, పాలిటీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ... ఇలా బీఏలో తీసుకున్న ఆప్షన్లను బట్టి ఆయా సబ్జెక్టుల్లో ఎంఏ, ఎంఫిల్, పీహెచ్‌డీ వరకూ ఉన్నత విద్యను కొనసాగించవచ్చు. రాష్ట్రంలోని గుర్తింపు పొందిన యూనివర్సిటీలు పీజీ ప్రవేశ పరీక్షల ద్వారా ఎంఏలో అడ్మిషన్ కల్పిస్తున్నాయి. జాతీయ స్థాయిలో జేఎన్‌యూలో ఎంఏ కోర్సులకు మంచి డిమాండ్ ఉంది.

## ఎంఏ ఎకనమిక్స్

బీఏ తర్వాత జేఎన్‌యూలో, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఎంఏ ఎకనమిక్స్ కోర్సు పూర్తి చేస్తే జాబ్ మార్కెట్ ఎర్రతివాచీ పరచడం ఖాయం. ఈ కోర్సులు పూర్తి చేయడం ద్వారా స్టాక్‌మార్కెట్ ఉద్యోగాలతో పాటు మీడియాలోనూ మంచి ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు. అకడెమిక్ రంగంపై ఆసక్తి ఉంటే... ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేయడం ద్వారా అధ్యాపక వృత్తిలో ఉన్నతంగా రాణించవచ్చు.

## బీఏ-ఎంబీఏ

బీఏ పూర్తయ్యాక బ్యాచిలర్ డిగ్రీ అర్హతతో మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరిపోవచ్చు. కామన్ అడ్మిషన్ టెస్ట్.. క్యాట్‌తో ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లలో ప్రవేశం పొందొచ్చు.

క్యాట్ రాసేందుకు కనీస అర్హత డిగ్రీలో 50 శాతం మార్కులు.

**నోటిఫికేషన్:** ఆగస్టులో...

**పరీక్ష:** నవంబర్, డిసెంబర్‌లలో...

**ఫలితాలు:** జనవరిలో

**వెబ్‌సైట్:** www.catiim.in.

**ప్రముఖ బిజినెస్ స్కూళ్లలో:** ఎక్స్‌ఏటీ, ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నిర్వహించే మ్యాట్‌లను రాసి అర్హత సాధించడం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ బిజినెస్ స్కూళ్లలో ఎంబీఏలో చేరొచ్చు. తద్వారా మేనేజ్‌మెంట్ రంగంలో ఉన్నతమైన కెరీర్ సొంతమవుతుంది. మన రాష్ట్రంలో ఐసెట్ ద్వారా ఎంబీఏలో ప్రవేశం లభిస్తుంది. దీనికి ఏదీ డిగ్రీ అర్హత.

## బీఈడీ

గ్రాడ్యుయేషన్(బీఏ) తర్వాత ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించేందుకు అవకాశం కల్పించే కోర్సు... బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బీఈడీ). ఈ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష ఎడ్‌సెట్. ఎడ్‌సెట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా బీఈడీలో ప్రవేశం కల్పిస్తారు. ఈ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు ఉన్నత పాఠశాలలతోపాటు ప్రాథమిక స్థాయి విద్యార్థులకూ బోధించవచ్చు. డీఎస్సీ ద్వారా ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సాధించవచ్చు.

వెబ్‌సైట్లు:
www.osmania.ac.in, www.edcet2010.com

## ఐపీఈ

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్(ఐపీఈ), ఉస్మానియా క్యాంపస్-హైదరాబాద్ అందించే పలు కోర్సుల్లో ప్రవేశానికి ఏదైనా డిగ్రీ అర్హత. హెచ్‌ఈసీతో ఇంటర్ తర్వాత డిగ్రీ పూర్తి చేసి క్యాట్ స్కోర్ ద్వారా ఈ కోర్సుల్లో చేరిపోవచ్చు.

## హెచ్ఈసీతో 'లా'

'లా'... విద్యార్థుల క్రేజీ కోర్సుగా మారుతోంది. ప్రముఖ 'లా' కాలేజీల్లో విద్యనభ్యసించినవారు హాట్ కేక్‌లుగా మారుతుండటమే అందుకు కారణం! లా నేడు బహుముఖ అవకాశాలు కల్పిస్తుండటం.. మన దేశంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో.. నేషనల్ లా స్కూల్, నల్సార్ వంటి లా స్కూల్స్ ఏర్పాటవడం కూడా అందుకు ప్రధాన కారణాలు. ఇంటర్మీడియెట్ అర్హతతో ప్రవేశ పరీక్షల ద్వారా లా కోర్సులో అడ్మిషన్ పొందాల్సి ఉంటుంది. మన రాష్ట్రంలో



లాసెట్ ద్వారా అడ్మిషన్ కల్పిస్తారు.

జాతీయ స్థాయిలోని పదకొండు లా స్కూల్స్ అత్యంత ఉన్నత ప్రమాణాలతో న్యాయవాద విద్యను అందిస్తున్నాయి. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (సీఎల్ఏటీ-క్లాట్)లో ర్యాంకు ఆధారంగా ఈ ప్రముఖ లా కాలేజీలు అడ్మిషన్లు కల్పిస్తాయి!!

**వెబ్‌సైట్:** www.clat.ac.in

### బీబీఏ

ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఉస్మానియా యూనివర్సిటీలో... ఇంటర్ అర్హతతో దూరవిద్యా విధానంలో బీబీఏలో చేరొచ్చు.

### జ్యుయలరీ డిజైన్ కోర్సులు

పెర్ల్ అకాడెమీ ఆఫ్ ఫ్యాషన్, ఢిల్లీ ... జ్యుయలరీ డిజైనింగ్‌లో నాలుగేళ్ల వ్యవధి గల బీఏ (ఆనర్స్) కోర్సును అందిస్తోంది. 50 శాతం మార్కులతో 10+2 పూర్తి చేసినవారు అర్హులు. రాత పరీక్ష ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.

**వెబ్‌సైట్:** www.pearlacademy.com

ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, ఢిల్లీ... జ్యుయలరీ డిజైనింగ్ డిప్లొమాను అందిస్తోంది. 10+2 పూర్తి చేసినవారు అర్హులు.

**వెబ్‌సైట్:** www.iiftindia.net

**జ్యుయలరీ డిజైన్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూ ట్, నోయిడా:**

ఈ ఇన్‌స్టిట్యూట్ జ్యుయలరీ డిజైన్ అండ్ టెక్నాలజీలో రెండేళ్ల డిప్లొమా కోర్సు; ఏడాది వ్యవధి గల సర్టిఫికెట్ కోర్సులను ఆఫర్ చేస్తోంది. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.

**వెబ్‌సైట్:** www.jdtiindia.com

### ముద్రా ఇన్‌స్టిట్యూట్

హెచ్ఈసీతో ఇంటర్ తర్వాత బీఏ పూర్తి చేసి (డిగ్రీ అర్హతతో)... ముద్రా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికేషన్స్, అహ్మదాబాద్ అందించే పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (కమ్యూనికేషన్స్)లో చేరొచ్చు. క్యాట్, జీమ్యాట్ స్కోర్ ఆధారంగా ఈ కోర్సులోకి అభ్యర్థులను ఎంపికచేస్తారు.

**వెబ్‌సైట్:** www.mica-india.net/

### మీడియా, మాస్ కమ్యూనికేషన్

డిగ్రీ పూర్తయ్యాక మీడియా, మాస్ కమ్యూనికేషన్ కోర్సులు పూర్తి చేసుకోవడం ద్వారా రోజురోజుకూ విస్తరిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో అనేక అవకాశాలను భారీ జీతాలతో సొంతం చేసుకోవచ్చు.

## హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్ఆర్ఎం)

బీఏ పూర్తయ్యాక ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం అందించే మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్ మెంట్‌లో చేరొచ్చు.

వెబ్‌సైట్:ww.andhrauniversity.info శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కూడా ఈ కోర్సును అందిస్తోంది.

వెబ్‌సైట్: www.skuniversity.org

## డిస్టెన్స్‌లో ఎంహెచ్ఆర్ఎం

ఆచార్య నాగార్జున వర్సిటీ, సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్.. ఎంహెచ్ఆర్ఎంను దూరవిద్యా విధానంలో ఆఫర్ చేస్తోంది. బీఏతో ఈ కోర్సులో చేరొచ్చు. భారతీదాసన్ యూనివర్సిటీ, సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కూడా డిగ్రీ అర్హతతో ఎంహెచ్ఆర్ఎంను అందిస్తోంది.

## హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్

హెచ్ఈసీ తర్వాత బీఏతో విస్తృత ఉద్యోగావకాశాలు కల్పించే హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరొచ్చు. దేశంలో, రాష్ట్రంలో పలు ఇన్‌స్టిట్యూట్‌లు ఈ కోర్సులను అందిస్తున్నాయి. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (ఎంబీఏ) కోర్సులో...క్యాట్/మ్యాట్/ఐసెట్‌లలో స్కోర్, గ్రూప్ డిస్కషన్ ఆధారంగా అడ్మిషన్ సాధించ వచ్చు.

వెబ్‌సైట్: www.nithm.ac.in

## ఫైన్ ఆర్ట్స్

10+2 అర్హతతో... జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, హైదరాబాద్... పెయింటింగ్ స్పెషలైజేషన్‌తో అందించే బీఎఫ్ఏలో చేరొచ్చు. ప్రవేశ పరీక్ష ఆధారంగా అడ్మిషన్ కల్పిస్తారు.

వెబ్‌సైట్: http:jnafau.ac.in

ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, విశాఖపట్నం... పెయింటింగ్ స్పెషలైజేషన్స్‌తో బీఎఫ్ఏను అందిస్తోంది. 10+2 అర్హతతో ఆంధ్రా యూనివర్సిటీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏయూసెట్) ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.

## పోటీ పరీక్షలు

పోటీ పరీక్షల ప్రపంచంలో బీఏ విద్యార్థులదే పైచేయి అని ఎన్నోసార్లు రుజువైంది. నియామక పరీక్షలైనా, ఉన్నత విద్య కోసం నిర్వహించే 'సెట్'లైనా.. బీఏ విద్యార్థులు ముందంజలో ఉంటారు.

సమకాలీన అంశాలు, సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై వీరికి పట్టు ఉండటమే అందుకు కారణం. సమాజ స్థితిగతులను అవగతం చేసుకునే అవకాశం వీరికున్నంతగా మరెవరికీ లేదు. బీఏనే కదా.. పరీక్ష ముందు చదివితే పాసవుతాంలే..' అనుకునే ధోరణిని విడనాడి.. మొదటి నుంచే కష్టపడితే...

డిగ్రీ పూర్తి కాగానే... సివిల్స్, గ్రూప్స్‌ను టార్గెట్‌గా చేసుకుంటే మంచి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు.

**వెబ్‌సైట్లు:**

www.upsc.gov.in,

www.apsp sc.gov.in

## టాప్ ఆర్ట్స్ కాలేజీలు

- **జేఎన్‌యూ, ఢిల్లీ**
- **సెయింట్ జేవియర్ కాలేజ్, ముంబయి**
- **లయోలా కాలేజీ, చెన్నై**
- **ప్రెసిడెన్సీ కాలేజీ, కోల్‌కతా**
- **లేడీ శ్రీ రాం కాలేజీ, ఢిల్లీ**
- **సెయింట్ స్టీఫన్స్ కాలేజీ, ఢిల్లీ**
- **సెయింట్ జేవియర్ కాలేజీ, కోల్‌కతా**
- **ప్రెసిడెన్సీ కాలేజ్, చెన్నై**

### వినూత్న కోర్సులు:

#### గ్రాఫిక్ డిజైన్

కాలవ్యవధి: మూడేళ్లు

అర్హత: 10+2, సృజనాత్మకత, గ్రాఫిక్ డిజైన్‌పై ఆసక్తి

జాబ్ ప్రొఫైల్: డిజైనర్, విజువలైజర్, ఆర్ట్ డైరక్టర్

సాలరీ: రూ.12,000–18,000

#### జ్యుయలరీ డిజైన్

కాల వ్యవధి: మూడేళ్లు

అర్హత: 10+2

జాబ్ ప్రొఫైల్: జ్యువెలరీ డిజైనర్, ఎక్స్‌పోర్ట్‌హౌస్ డిజైనర్

సాలరీ: రూ.8,000–10,000

#### ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్

కాలవ్యవధి: మూడేళ్లు

అర్హత: 10+2(ఎనీ స్ట్రీమ్)

జాబ్ ప్రొఫైల్: అకౌంటెంట్స్/ఆఫీస్ అసిస్టెంట్, మేనేజర్, ఎగ్జిక్యూటివ్

సాలరీ: రూ.10,000–రూ.15,000

## ఫారిన్ లాంగ్వేజెస్

కాలవ్యవధి: మూడేళ్లు

అర్హత: 10+2, బ్యాచిలర్ కోర్సుల్లో అడ్మిషన్ కోసం జేఎన్‌యూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోంది.

జాబ్ ప్రొఫైల్: ట్రాన్స్‌లేటర్, ట్రావెల్ గైడ్, ఇంటర్ లొకేటర్

సాలరీ: రూ.23,000–రూ.35,000

## యోగా సైన్స్

కాలవ్యవధి: మూడేళ్లు, అర్హత: 10+2

జాబ్ ప్రొఫైల్: యోగా ట్రైనర్, యోగా థెరపిస్ట్, యోగా ఇన్‌స్ట్రక్టర్

సాలరీ: రూ.10,000–రూ.20,000

## సోషల్ వర్క్

కాలవ్యవధి: మూడేళ్లు

అర్హత: 10+2

జాబ్ ప్రొఫైల్: సోషల్ వర్కర్, రీసెర్చర్, ప్రాజెక్ట్ ఆఫీసర్, హెల్త్‌కేర్ సోషల్ వర్కర్

సాలరీ: రూ.8,000 నుంచి రూ.15000